

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

18వ వసంతంలోకి ...

ఆదివారం 27 ఏప్రిల్ 2025 పేజీలు 05


భూభారతి చట్టం ద్వారా

## భూసమస్యల పరిష్కారం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**తిర్యాణి,ఏప్రిల్26, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా




కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని తిర్యాణి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అంబేద్కర్ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు.తహసిల్దార్, రాజస్వ మండల అధికారి,జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు,దాన దస్తావేజులు,విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. జూన్ 2వ తేదీ తర్వాత ప్రతి గ్రామంలో భూ సమస్యలపై రెవెన్యూ సదస్సు నిర్వహించడం ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో

(మిగితా.. 2లో )

రాను ..రాను అంటున్న

## ...అర్టిసి బస్సు

**- ఆదినుంచి ప్రైవేటు వాహనాలే దిక్కు**

**భీమిని,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల డిపోనుంచి అర్టిసిబస్సు భీమినికి నడించాలని ప్రజలు కోరుతున్న బస్సు మాత్రం రానురాను అంటుంది అని ప్రజలు



ఆరోపిస్తున్నారు.గతంలో కొద్ది రోజులు బస్సు నడిచినా ఇప్పుడు నడవటం లేదు.ప్రతి రోజు భీమిని,రాంపూర్, మల్లిడి, బిట్టుపల్లి, మామిడి పల్లె గ్రామాలకు వెళ్ళే ప్రజలు ప్రైవేటు వాహనాల్లో వెళుతున్నారు, ఆసిఫాబాద్ డిపో నుంచి రెబ్బేన మీదుగా బస్ రెండు ట్రిప్పులు నడుస్తోంది.పక్క జిల్లా నుంచి బస్సు వస్తుండగా స్వంత జిల్లా నుంచి మాత్రం బస్సులు నడిపేందుకు అధికారులు ముందుకు రావడంలేదని ప్రజలు అంటున్నారు.ప్రతి రోజూ బెల్లంపల్లి కాంట ప్రాంతం నుంచి ఆటోలు నడుస్తాయి, మనిషికి 70 నుంచి 100 రూపాయల వరకు చార్జ్ వసూలు చేస్తారు, ఇక్కడ అధిక చార్జీల విషయమై ప్రయాణీకులు ఆటోల డ్రైవర్లతో వాదనలు చోటు చేసుకుంటాయి.అనేసార్లు మంచిర్యాల నుంచి బస్ నడపాలని ప్రజలు వినతి పత్రాలు డిపోలో ఇవ్వటమే మావంతు అవుతుందని పలువురు అంటున్నారు.

మే 4వ తేదీన జిల్లాలో

## నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్26,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో మే 4వ తేదీన నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాబోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్లతో కలిసి వివిధ శాఖల అధికారులతో నీట్ పరీక్ష నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 4వ తేదీన జరుగనున్న నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో జరుగనున్న నీట్ పరీక్షకు 1 వేయి 204 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, ఇందుకు గాను జిల్లాలో 4 పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల-మంచిర్యాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల-రాజీవ్నగర్, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. (మిగితా.. 2లో )

సైబర్ నేరాల పట్ల ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్పీ అఖిల్ మహజన్**



**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుత ఆధునిక సమాజంలో సైబర్ నేరగాల్లు ప్రజలను మోసగిస్తున్నరాని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగల పట్ల అప్రమత్తంగా ఉంటూ, సైబర్ నేరం జరిగిన వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా cybercrime.gov.in వెబ్సైట్ నందు సంప్రదించాలని సూచించారు. మోసపోయిన బాధితులు గోల్డెన్ హవర్ లో, అనగా వెంటనే గుర్తించి ఫిర్యాదు చేస్తే సైబర్ క్రైమ్ బారిన పడిన వారికి న్యాయం చేకూర్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రస్తుతం సమాజంలో వాట్సఅప్ నందు వీడియో కాల్ చేస్తూ డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం చేస్తున్నారని, గుర్తింపు లేనటువంటి వెబ్సైట్లో వెతకడం వల్ల, ఓపెన్ చేయడం వల్ల, ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల ఫోను హ్యాక్ అయ్యి, సోషల్ మీడియా నందు అశ్లీల ఫోటోలతో పోస్టులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడడం జరుగుతుందని, బెట్టింగ్ యాప్స్ వల్ల యువత బెట్టింగ్లకు పాల్పడుతూ కష్టార్జితమైన సొమ్మును కోల్పోవడం జరుగుతుందని, దానివల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ యజమాని, నిర్వాహకుడు మాత్రమే చివరకు ధనవంతుడు అవుతారనే విషయాన్ని గ్రహించాలని యువతకు సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో ఫేక్ ఆప్స్ ల నందు ఇన్వెస్ట్మెంట్లలో డబ్బులు జమ చేసి మోసపోతున్నారని ఎస్పీ అన్నారు. ఇప్పటివరకు వారం రోజుల వ్యవధిలో 13 ఫిర్యాదులు నమోదు అయ్యాయని తెలిపారు. ఆదిలాబాద్ సైబర్ క్రైమ్ విభాగం ప్రత్యేకంగా సైబర్ బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి..

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ హెడ్ కానిస్టేబుల్ జె గోవిందరావు కుమారుడు జె సాయి చైతన్య ఇటీవలే విడుదలైన యూపీఎస్సీ నందు అఖిల భారత స్థాయిలో 68వ ర్యాంకు సాధించి జిల్లా కీర్తిని పోలీసు కీర్తిని శిఖర స్థాయికి చేర్చారని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. హెడ్ కానిస్టేబుల్ జె గోవిందరావు,అతని కుమారుడు ఐఏఎస్ సాధించిన జే కృష్ణ చైతన్యను జిల్లా ఎస్పీ కార్యాలయంలో నందు శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేసి అభినందించారు.



అవార్డు రావడంలో

## మీడియా కీలక పాత్ర

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**- కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు**

**అదిలాబాద్,ఏప్రిల్,26 మేజర్ సూర్య న్యూస్:**

సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా జిల్లా అడ్మినిస్ట్రేషన్ , నార్నూర్ బ్లాక్ అస్పరేషనల్ ప్రోగ్రాం 2024 కు గాను ఢిల్లీ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోది చేతుల మీదుగా అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని ఈ అవార్డు వెనక మీడియా కీలక పాత్ర అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. ఈ మీదకు శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో డిపిఆర్ఓ తిరుమల ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా పత్రిక ప్రతినిధులు మండల నియోజకవర్గ విలేఖరులు కలిసి జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



అనంతరం జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజల్లోకి పత్రికలు,చానల్స్ ద్వారా తీసుకు వెళ్లడంతోనే జాతీయస్థాయిలో జిల్లాకు గుర్తింపు వచ్చిందన్నారు. ముఖ్యంగా నార్నూర్ మండలంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాల నేపథ్యంలో ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఎందుకు రానున్న రోజుల్లోనూ మీడియా సహకారం ఎంతో అవసరమని మీడియా నాలుగవ పిల్లర్ గా నిలుస్తూ సమాజంలో మంచి చెడులను ప్రజల్లోకి తీసుకువెళ్లడం ద్వారానే ఈ అవార్డు వచ్చిందని అన్నారు. రాబోయే రోజుల్లోనూ మీడియా సహకారం ఉండాలని ఆయన కోరారు. ఇందులో పలువురు పత్రికా ప్రతినిధులు, ఎడిటర్లు, ఇతర మండల, నియోజకవర్గ, విలేఖరులు పాల్గొన్నారు.

### భూభారతి చట్టం ద్వారా

# భూసమస్యల పరిష్కారం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామ పరిపాలన, విఆర్ఓ/వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, చిత్త ద్వారా భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు.

ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ధరణి చట్టం ద్వారా చాలామంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి లో ఎలాంటి సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. భూమి విషయాలలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరిగేవని, ఇప్పుడు అలాంటి సమస్య ఉండదని, ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని తెలిపారు. చట్టం




ద్వారా రెవెన్యూ, అటవీ భూముల పరిష్కారం లభిస్తుందని, సాదా బైనమాల ప్రకారం కొనుగోలు చేసిన భూములకు పరిష్కారం లభిస్తుందని, పార్ట్ బి లో వేల ఎకరాల భూములకు పరిష్కారం లభించి వారికి పాస్ పుస్తకాలు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. భూభారతిలో రైతు తన సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నో అవకాశాలు ప్రవేశపెట్టడం జరిగిందని, చట్టంలోని అంశాలు, హక్కులపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.



ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలు రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. 1/70 చట్టం కు లోబడి భూభారతి చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. పట్టా మార్పిడి జరిగే ప్రతి కమతంకు మండల సర్వేయర్ల నక్ష జతపరచడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, తహసిల్దార్ సూర్య ప్రకాష్, సహకార సంఘం అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, వివిధ గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎం.బి.బి.ఎస్. మొదటి సం.లో ప్రవేశాలకు

# జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతినిధి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :** ఎం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు. శనివారం న్యూఢిల్లీ నుండి దేశంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లు, ఉన్నతాధికారులతో అర్హత ప్రవేశ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతినిధి మాట్లాడుతూ జాతీయ అర్హత ప్రవేశ పరీక్షలను పూర్తి భద్రత నడుమ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. మే 4వ తేదీన ఎం.బి.బి.ఎస్. మొదటి సం.లో ప్రవేశాల కొరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ అర్హత పరీక్ష కేంద్రాలలో పూర్తి ఏర్పాట్లు, భద్రత చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు



కలెక్టర్ మాట్లాడుతూ మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించే నీట్ జాతీయ అర్హత ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు.

అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ కొరకు జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల - కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అర్హత ప్రవేశ పరీక్షకు 287 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షను పూర్తి బందోబస్తు మధ్య నిర్వహించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాలలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు, విద్యుత్, వైద్యం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రశ్నాపత్రాల తరలింపు, పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్ లను మూతివించాలని తెలిపారు. జిల్లాలో జరుగు నీట్ అర్హత ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షా




కేంద్రం సమన్వయకర్త లక్ష్మీనరసింహ, పరిశీలకులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శశిధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మే 4వ తేదీన జిల్లాలో

## నీట్ పరీక్షను పకడ్బంధీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నా పత్రాలను పూర్తి బందోబస్తుతో భద్ర పర్చడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144, 163 సెక్షన్లు అమలు చేయడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాల రవాణా జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున ఉదయం 9 గం.ల లోపు ప్రశ్నాపత్రాలు కంట్రోల్ రూమ్లో ఉంచాలని, నీట్ పరీక్ష విషయాలకు సంబంధించి ఎలాంటి పరిజ్ఞానం లేని ఇన్విజిలేటర్లను నియమించాలని, తదనుగుణంగా ఇన్విజిలేటర్ల జాబితా రూపొందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి అభ్యర్థిని పరిశీలించి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, మహిళా అభ్యర్థుల పరిశీలన కొరకు మహిళా సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం. ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 4 పరీక్షా కేంద్రాలలో ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక ముఖ్య పర్యవేక్షకుడు, పాలనా విభాగం నుండి ఒక నోడల్ అధికారి, పోలీసుశాఖ నుండి ఒక నోడల్ అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ. ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. అధికారులు బస్సులు నడిపించాలని, మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా పరీక్షా కేంద్రంలోనికి ఎవరికి అనుమతి ఉండదని తెలిపారు. దివ్యాంగుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో వీల్చైర్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో నీట్ పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ ప్రసాద్, వైద్య-ఆరోగ్యశాఖ, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### భూ వివాదం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఆలూరు గ్రామస్థులు

**సారంగాపూర్ ఏప్రిల్ 27 సూర్య మేజర్ న్యూస్**

కమల్ కోట గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగికి ఆలూరు గ్రామంలో ప్రభుత్వం కేటాయించిన భూమిలో కాకుండా వేరే భూమిలో సాగు చేస్తున్నాడని ఆరోపిస్తూ ఆలూరు గ్రామస్థులు శనివారం రోజు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సదరు వ్యక్తికి గతంలో ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించిందని కేటాయించిన భూమిలో కాకుండా వేరే సర్వే నెంబర్ లో సాగు చేస్తుండడంతో ఎమ్మార్వో కు పలుమార్లు ఫిర్యాదు చేయగా స్పందించిన ఎమ్మెర్వో సదరు వ్యక్తి మరియు గ్రామస్తుల సమక్షంలో మండల సర్వేయర్తో సర్వే నిర్వహించి సదరు వ్యక్తికి కేటాయించిన భూమిని చూయించి దాంట్లో సాగు చేసుకోమని ఎమ్మెర్వో ఆదేశించిందాని అయితే మూడు సంవత్సరాల పాటు స్తబ్దుగా ఉన్న సదరు వ్యక్తి మళ్లీ అదే భూమిని సాగు చేసేందుకు ప్రయత్నిస్తూ ఉండడం తో గ్రామస్తులంతా కలిసి కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లుగా వారు తెలిపారు. అధికారులు స్పందించి భూ వివాదన్ని పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

### ఇందిరమ్మ ఇండ్లు

# అర్హులకే ఇవ్వాలి

### - జైపూర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు దూట రాజ్ కుమార్

**జైపూర్, ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో తప్పకుండా అర్హులకే ఇండ్లను కేటాయించాలని కోరుతూ శనివారం రోజున జైపూర్ మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవోకి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మండలంలోని బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీలలో గ్రామపంచాయతీ సిబ్బంది పేర్లు ఉద్యోగస్తుల పేర్లు కాంగ్రెస్ బడా నాయకుల పేర్లు ఉన్నట్టు తమ దృష్టికి వచ్చిందని. ఇండ్ల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకులకే ఎక్కువ మొత్తం



ఇండ్లు కేటాయించినట్టు తమ వద్ద సమాచారం ఉందని తెలియజేశారు 10 ఏళ్ల తర్వాత ఇందిరమ్మ ఇండ్ల రావడంతో గ్రామాలలో పేద నిరుపేద మహిళలు ఒంటరి స్త్రీలు వికలాంగులు చాలామంది ఇల్లు లేక ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని అటువంటి వారికి ఇల్లు ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు మాత్రమే తమ పేర్లు రాసుకొని ఇండ్లు తీసుకునే విధంగా ఉన్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు బడుగు బలహీన వర్గాలకు ఒంటరి స్త్రీలకు పేదవారికి ఇండ్లు కేటాయించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని తెలియజేశారు రానున్న రోజుల్లో అర్హులకు ఇండ్లు రాకుంటే భారీ ఎత్తున మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షుడు తిరుపతి గౌడ్. నేతకాని సంఘం మండల అధ్యక్షుడు మొగిలి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాము ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాని సన్మానించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**మావల,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

ప్రగతి శీల బ్లాక్ ప్రోగ్రాం కేటగిరిలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాస్వామ్య పరిపాలన ఉత్తమ అవార్డుని అందజేసినందుకు గాను శనివారం వారిని సన్మానించడం జరిగింది. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అట్ల గోవర్ధన్ రెడ్డి,రహీం ఖాన్,నవీన్ రెడ్డి,నాగ రాజు,భూపెల్లి శ్రీధర్ , ప్రభాకర్,స్వామి, కుదురుపాక సురేష్ ,రాజేంధర్ , గౌతం అశోక్ ,లస్మన్న , దినేష్ , అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## మావల సబ్ స్టేషన్లలో విద్యుత్ సమస్యలకు చరమగీతం

**మావల,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆదిలాబాద్, మావల సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు, వేసవికాలంలో నిరంతర, నాణ్యమైన, విద్యుత్ సరఫరా చేయడం కోసం ప్రస్తుతం ఉన్న న్యూ హౌసింగ్ బోర్డ్ ఫీడర్ పరిధిలో గల సర్వే నంబర్ 170, న్యూ హౌసింగ్ బోర్డ్ జోన్లు ఒకటి, రెండు,,మూడు కాలనీలకు, శ్రీనగర్



కాలనీ, కెసిపి రోడ్, దుర్గా నగర్, మణిపూర్ కాలనీ, నార్త్ అండ్ వ్యాలీ, అగ్రజా టౌన్షిప్, రాజీవ్ స్వగృహ ప్రాంతాలలోని కాలనీలకు 76 నియంత్రికలు(డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్) నియంత్రికలు ఉండేవి. ఏదైనా సాంకేతిక లోపం వచ్చినప్పుడు ,ఫీడర్‌కు బ్రేక్ డౌన్ వచ్చి, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుండేది. ఈ యొక్క సమస్యను అధిగమించుటకు దాదాపు 8 లక్షల రూపాయల వ్యయంతో మావల సబ్ స్టేషన్ నందు వ్యాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ (వి సి బి) ఏర్పాటు చేసి, 11 కెవి న్యూ హౌసింగ్ బోర్డ్ ఫీడర్ను రెండుగా విభజించి 43 నియంత్రికలు, న్యూ హౌసింగ్ బోర్డ్ ఫీడర్ కు, అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన 11 కెవి దుర్గా నగర్ ఫీడర్ కు 33 నియంత్రికలు మార్చడంతో, ఈ యొక్క రెండు 11 కెవి ఫీడర్ల వినియోగదారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడంలో వీలు కలుగుతుంది. ఈ యొక్క నూతన 11 కెవి దుర్గా నగర్ ఫీడర్ వ్యాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ ఏర్పాటు కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్చీఫ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ వరంగల్ జె .ఆర్, చౌహన్ హరికృష్ణ డి ఈ ఆపరేషన్, ప్రభాకరూ డి ఈ ఎం ఆర్ టి, ఎం ఆర్ టి టెక్నికల్, జె. లక్ష్మణ్ ఏడిఈ ఎంఆర్టి, పాల్గొన్నారు.

## అనుమాస్పందంగా మృతి

గుడిహత్నూర్: ఏప్రిల్, 26 మేజర్ సూర్య న్యూస్:మండల కేంద్రంలో గురువారం లట్పటే మారుతి అనే యువకుడు తన భార్య కీర్తి ని గొంతు కోసి అత్యంత కిరాతంగా చంపిన విషయం విధితమే. అయితే శనివారం మండల కేంద్రంలోని చెరువు పక్కనగల గుంతలో జై భీమ్ నగర్ సమీపంలో అనుమానస్పద రీతిలో శవమై కనిపించాడు. శనివారం ఉదయం జై భీంనగర్ కు చెందిన ఓ మహిళ బహిర్భూమికి వెళ్ళగా అక్కడ శవం కనిపించడంతో మహిళల భయంతో కేకలు వెయగా చుట్టుపక్కల వారు రాగ శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇచ్చోడ సిఐ భీమేష్,గుడిహత్నూర్ ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కుళ్లిపోయి స్థితిలో ఉన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ లోని రిమ్స్ కు తరలించారు. మృతుడు మారుతి తన భార్యను చంపిన రోజే తనను తానుగా కత్తితో తన గొంతు కోసి ఆత్మహత్యకు పాల్పడ్డడా లేదా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడా. అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తేనే కోసం వెళ్ళి చెట్టు పై నుండి పడి వ్యక్తి మృతి

**కడెం,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలం చిట్యాల్ గ్రామ శివారులోని ఓ చెట్టుపై తేనె తీయడానికి చెట్టు ఎక్కి, చెట్టుపై నుండి కిందపడి యువకుడు మృతి చెందినట్లు శనివారం కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన మల్లేష్ ( 28 సంవత్సరాల ) యువకుడు , చిట్యాల గ్రామ శివారులో గల చెట్టు మీద నుండి తేనె తీయడానికి చెట్టు ఎక్కగా, ప్రమాదవశాత్తు జారిపడడంతో తీవ్ర గాయాలైన మల్లేశ్ ను ఆస్పత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి కడెం ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, పోలీసులు చేరుకొని ప్రమాదం పట్ల విచారించారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

## ఐఏఎస్‌కు ఎంపికైన సాయి చైతన్యను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

**మావల,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**



ఇటీవల వెలువడిన యు పి ఎస్ సి ఫలితాలలో అఖిల భారత స్థాయిలో 68వ ర్యాంకు సాధించిన ఐఏఎస్‌కు ఎంపికైన ఉట్నూర్‌కు చెందిన గిరిజన యువకుడు సాయి చైతన్య జాదవ్ ను శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా క్యాంప్ కార్యాలయంలో జ్ఞాపిక తోపాటు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను రద్దు చేయాలి-అందాల పోటీల వ్యతిరేక పోరాట వేదిక.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్:**

72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ,రద్దు చేయాలని కోరుతూ మహిళా,విద్యార్థి, యువజన, సాంస్కృతిక సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముష్క జ్యోతి,దారిశెట్టి అరుణ మాట్లాడుతూ అందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు,ప్రభుత్వం నిర్వహించరాదు మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. మిస్ వరల్డ్ ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్‌తో కలిసి నిర్వహించడం తెలిసిందే అన్నారు.మే 10న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం వివిధ ఈవెంట్స్ తో కొనసాగి,మే 31న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది అన్నారు. ఇది తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని తెలంగాణ ఆహారం,ఆతిథ్యం, పర్యాటకం,చేనేత వస్త్రాలు,పెట్టుబడులు, అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి మిస్ వరల్డ్ పోటీలు ఒక అవకాశం అని స్మిత సబర్వాల్ చెప్పుకు రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అన్నారు. తెలంగాణ మహిళలకు ఈ పోటీలు ఎంత మాత్రం గర్వకారణం కాదని తెలియజేస్తున్నాం అన్నారు. తెలంగాణ ప్రతిష్టను ఇనుమడిరప చేయడానికి అనేక మార్గాలు వుండగా మహిళలకు అవమానకరమైన,మహిళలను ప్రదర్శన వస్తువుగా చూపే,సామ్రాజ్యవాద మార్కెట్‌కు ప్రయోజనాలు చేకూర్చే యీ పోటీలకు హైదరాబాద్ వేదిక కావడం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన,మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ,మహిళల భద్రత, హింసల నిరోధానికి చర్యలు ఇవీ ప్రభుత్వాలు చేపట్టవలసిన కార్యక్రమాలు అని అన్నారు. ఉద్యోగులకు జీతాలు,రిటైర్ అయినవాళ్ళకు పెన్షన్లు సకాలంలో చెల్లించడంలేదు అన్నారు. వృద్ధాప్య పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు,ఆరు గ్యారంటీలు లాంటి పథాకాలను అమలుచేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు మాత్రమే ఉపయోగపడే యీ ప్రపంచ సుందరి పోటీలకు కోట్లాది రూపాయల కేటాయించటం ప్రజా విద్రోహమే అవుతుంది అన్నారు. స్త్రీల శరీరాలకు కొలతలు విధించి, అశ్లీల ప్రదర్శనలతో తమ సౌందర్య ఉత్పత్తులను అమ్ముకోవడానికి సాధనాలుగా ఈ అందాల పోటీలను నిర్వహించడం దేశ ప్రతిష్టను ఏ విధంగా పెంచుతుందో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేయాలని కోరారు. మహిళల ఆకాంక్షలకు వ్యతిరేకంగా జరిగే ఈ 72వ ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ మహిళా,ప్రజా సంఘాలుగా ఏక కంఠంతో వ్యతిరేకిస్తున్నాం అన్నారు. శ్రమ సామర్థ్యాలు గుర్తిస్తూ,క్రీడా ప్రతిభలు,సాంకేతిక,మేధో నైపుణ్యాలు,వృత్తి సామర్థ్యాలు పెంపొందే శిక్షణలు చేపట్టాలి అని కోరారు. పని స్థలాల్లో భద్రత,విద్య,వైద్య సౌకర్యాలు,ఉపాధి కల్పన, గ్రామీణ,కుటీర పరిశ్రమలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి మహిళా సాధికారతకు తోడ్పడాలి అని కోరారు. ఆరోగ్యం,పరిశుభ్రత,పోషకాహారం,శారీరక శ్రమ వల్లనే నిజమైన,శ్రమైక సౌందర్యం కలుగుతుంది తప్ప కృత్రిమమైన, అసహజమైన హంగులద్దడం వల్ల కాదనే విషయాన్ని పిల్లలకు నేర్పించాలి అని కోరారు. నిరర్థక,అనుత్పాదక కార్యకలాపాల కొరకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దేశాభివృద్ధికి ఆటంకమని పాలకులు గ్రహించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి రమాదేవి,రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడిపుంజుల లక్ష్మి,జిల్లా నాయకులు తీగల అనిత, పీ డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీకాంత్, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతె మల్లన్న,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జైపాల్ సింగ్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి తదితరులు పాలుగోన్నారు.




## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ ప్రారంభం

**జన్నారం, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండల కేంద్రంలో గల ఐకెపి కార్యాలయంలో గ్రామీణ



ప్రాంత మహిళలకు ఉపాధి అవకాశాలు పెంపొందించే లక్ష్యంతో ఎస్బిఐ బ్యాంకు సౌజన్యంతో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని అకౌంటెంట్ సంధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ జన్నారం మండలంలోని ప్రతి గ్రామంలో నెలకొక గ్రామాన్ని ఎంపిక చేసుకొని, 30 మంది మహిళలను ఒక బ్యాచ్ గా ఏర్పాటు చేసి, నెల రోజులు ఉచిత ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జన్నారం మండలంలో మహిళా సంఘాల ద్వారా ట్రైనింగ్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వాలంటీర్ ట్రైనర్ రామోజీ దేవి శ్రీ, ఏపీఎం బుచ్చన్న, ఎం ఎస్ సి సి సునీత, జన్నారం డివిజన్ కు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మాస శివరాత్రి సందర్బంగా అన్న వితరణ కార్యక్రమం.

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల శ్రీ భక్తంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం మాస శివరాత్రి సందర్భంగా బీమా గోవింద్




రజిత ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం జరిగింది. ప్రతి నెల మాస శివరాత్రి పర్వదినన దాతలు సహకారం తో దేవస్థానం లో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని కమిటీ సేవ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు కు కమిటీ సభ్యులు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమం లో సేవ సభ్యులు,6వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్వేత రమేష్,విజయ్ కుమార్, దక్షిణమూర్తి, మల్క సత్తయ్య,కౌసల్య, సూకన్య,మొటూరి వెంకటేష్,ఎన్నం సుధాకర్,శవడం బాపు,తనువుల ఉమాదేవి, తదితరులు పాలుగోన్నారు.

## ఉగ్ర దాడి నిరసన గా కోవత్తుల ర్యాలీ.

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్:**

జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి నిరసనగా శనివారం మంచిర్యాల్ జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లక్ష్మి నగర్ కాలనీలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కార్మిక సంఘం ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడి లో మృతి చెందిన పర్యాటకులైన భారత దేశ పౌరులు వారి పవిత్ర ఆత్మ శాంతించాలని కాలనీలోని పుర విధుల గుండా త్రివర్ణ పతాకాన్ని చేత భూని బై పాస్ రోడ్‌లోని అమర వీరుల స్థూపం వరకు కోవత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పహల్గాం లో ఉగ్రా వాదుల దాడిని పిరికి పందాల చర్యగా భావిస్తున్నామని తెలిపారు. అమాయక ప్రజలను చంపడం మొగతనం అనిపించుకోదని,మీకు దమ్ముంటే భారత సైన్యంతో తలపడాలని డిమాండ్ చేశా రు. అదే విధంగా ఈ సందర్భంగా పాకిస్థాన్ డౌన్ డౌన్ ఉగ్రవాదులను వెంటనే కఠినంగా శిక్షించాలని నినాదించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,నాయకులు గూడ రాజిరెడ్డి,గోపతి లక్ష్మణ్,చుంచు పోషన్న,పయ్యావుల కృష్ణారెడ్డి,మామిడాల సత్యనారాయణ,గూడ శ్రీనివాస్,సింగ్,ఎం రాజయ్య,టి మల్లేష్,జి రమేష్,ఎన్ భద్రయ్య,బిల్ల రాజయ్య,ఏ రాజేశం,సీ హెచ్ రామస్వామి,తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**వాంకిడి ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిల్లాలో చేపట్టిన నిర్మాణ పనులను చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం వాంకిడి మండల కేంద్రంలో చిన్న వాంకిడి లో చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసి లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న



సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని జైత్పూర్ గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని జిల్లాలు సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని, నిర్మాణ పనులలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం లేకుండా పనులు కొనసాగించాలని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం పొందిన లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల జాబితా పై

## స్థానిక మాజీ లీడర్లదే పెత్తనం

**చింతలమనేపల్లి, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని దిందా గ్రామంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల జాబితాను గ్రామపంచాయతీలో అందరి ముందు చదివి వినిపించాల్సిన పంచాయితీ కార్యదర్శి అందరికీ చదివి వినిపించక పోగా ఇందిరమ్మ ఇళ్ల జాబితాను మాజి ఉపసర్పంచ్ చేతిలో పెట్టగా మేము కమిటీ చేశాను మదే బాధ్యత మా ఇష్టం అన్నటుగా ఆ జాబితాను తీసుకొని వెళ్ళిపోయాడు. నిరుత్సాహ చెందిన గ్రామ ప్రజలు తమ గోడును వినిపించారు. ఇందిరమ్మ ఇల్లు మంజురైనవి గ్రామ సభలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని కార్యదర్శి చెప్పగా, ప్రజలంతా గ్రామ సభకు హాజరు కాగా ,ఇందిరమ్మ ఇళ్ల జాబితాతో మాజీ ఉపసర్పంచ్ వెళ్ళిపోయాడు. చేసేది ఏమీ లేక 3 గంటల వరకు ఎదురు చూసి చలించుకున్నమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయాలను నీరు గార్చే విధంగా పంచాయితి సెక్రటరీ మాజి ఉపసర్పంచ్ పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు , ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో డొకే నారాయణ, నీకడి వెంకటేశ్వర్లు, బోర్కుటీ సోమయ్య, నాగపురి రుసి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి ఎపిఎం దేవానందం అన్నారు. మండల కేంద్రంలో



ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. అలాగే రవీంద్ర నగర్ -2 గ్రామంలో మరో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపిఎం మాట్లాడుతూ...సన్న రకం వడ్లకు బోనస్ రూపాయలు క్వింటాలకు 500 లభిస్తోందని, ఏ గ్రేడ్ రూ. 2320, కామన్ గ్రేడ్ రకానికి రూ. 2300 మద్దతు ధర లభిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఐకేపీ సిబ్బంది కేడెకర్ మధుకర్, సంతోష్, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## భూరేపల్లి గ్రామంలో రోడ్డు పనులు నిలిపివేసిన అటవీ అధికారులు

**చింతలమానేపల్లి, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్**

మండలం భూరేపల్లి గ్రామంలో రోడ్డు పనులు వేయటానికి అనుమతులు లేవని అటవీ శాఖ అధికారులు రోడ్డు పనులను నిలిపివేశారు.అటవీ శాఖ అధికారులు ఊర్లో రోడ్లు, ఇండ్లు, బోర్లు వేయద్దని ప్రజలకు తెలియజేశారు. అటవీ శాఖ అధికారుల పై గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గ్రామ ప్రజల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



## నూతన నిర్మాణాల కోసం భూమి పూజ

**రెబ్బెన, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్:**

రెబ్బెన మండలం గోలేటిలోని జి ఎం కార్యాలయం ఆవరణలో నూతన నిర్మాణాల కోసం ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయ భాస్కర్



రెడ్డి శనివారం భూమి పూజ చేశారు.జి ఎం గది సమీపంలో స్టేజి(వేదిక) , కార్యాలయం పైన రికార్డు గది నిర్మాణాలకు భూమి పూజ చేశారు. నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని జి ఎం గుత్తేదారును ఆదేశించారు. వేదిక నిర్మాణం పూర్తయితే కార్యక్రమాల నిర్వహణ కు కొత్త శోభ రానుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఎస్ ఓ టూ జిఎం కె రాజమల్లు, డి జి ఎం (సివిల్) మదీనా భాష, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్,సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ఆపద్బాంధవుల్ల సేవలందిస్తున్న ఐక్యత సేవ సభ్యులు

**భైంసా టౌన్,ఏప్రిల్ 26,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని ఆరాధన ఆసుపత్రిలో పండరి అని పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం అవసరం అయింది. వెంటనే ఆసుపత్రి వర్గాలు ఐక్యత సేవాసమితి సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఐక్యత సేవా సమితి రాజు రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేయడం జరిగింది.అంతేకాకుండా ఎక్కడ ఎవ్వరికీ ఏ కష్టం వచ్చినా 24 గంటలు ఆదుకోవడానికి కేవలం ఫోన్ కాల్ దూరంలో ఉంటాడు.అనారోగ్యం బారినపడి వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నట్లు తెలిస్తే తన వంతు సహాయం అందిస్తాడు.కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోని




సహాయపడటం, ప్రతి ఒక్కరి బాధలు ఓపికగా విని ఉన్నంతలో సాయం చేస్తూ కష్టం తీరిన తద్వారా వారి సంతోషాన్ని చూచి సంతోషంగా భావిస్తాడు..అనాథ శవాలకు ఆఖరి మజిలీగా నిలుస్తాడు.. పేదల ఆకలి కడుపులు నింపుతూ సేవలో తనకు సాటిరారెవ్వరు అన్నట్టుగా సమాజానికి సేవలు అందిస్తున్నారు.అనేక రకాలుగా పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న ఐక్యత సేవా సమితి సభ్యులను భైంసా పట్టణవాసులు అభినందిస్తున్నారు.

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన

**మామడ,ఏప్రిల్26,సూర్యమేజర్న్యూస్** : పొన్కల్లో ఉగ్రదాడికి వ్యతిరేకంగా నిరసన పహల్గంలో జరిగిన భయానక ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ మామడ మండలం పొన్కల్లో ముస్లింలు నిరసన తెలిపారు. నమాజ్ ముగిసిన తర్వాత చేతికి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ.. ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి వ్యక్తం చేశారు. దాడి చేసిన ముష్కరులను కఠినంగా శిక్షించాలన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26, సూర్య మేజర్ న్యూస్ :**

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.



శనివారం జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని, పథకం నిబంధనల ప్రకారం అర్హులైన వారందరికీ గృహ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులు మిగిలి ఉన్నట్లయితే వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. నిరుపేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చి లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్ర దాడిని ఖండించి, అమరులకు నివాళులర్పించిన సీనియర్ సిటిజన్లు.

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**

జమ్మూ, కాశ్మీర్ లోని పహల్గాం లో మొన్న పర్యాటకుల పై ఉగ్రవాదుల దాడులు అమానుషమైన చర్యయని, సభ్య ప్రపంచం ఈసడించుకుంటుందని, శాంతియుత ప్రపంచంలో అరాచకాలు సృష్టించి అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కాగజ్నగర్ పట్టణంలోని వయోధికుల సంఘ కార్యాలయంలో శనివారం మృతుల ఆత్మలు శాంతించాలని మౌనం పాటించి నివాలులర్పించిన తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ల అసోసియేషన్ కార్యదర్శి మార్త సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కలికోట రమణయ్య, యు.నారాయణ, రాంబాబు, నాగేశ్వర్రావు, కోటేశ్వర, చిలుక లక్ష్మీనారాయణ, పుర్క సీతారాం, సుదర్శన్, నర్సింహులు, ఫారూఖ్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి పి పి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ని కలిసిన ఐ ఎన్ టి యు సి నాయకులు

**జైపూర్ ఏప్రిల్,26,సూర్య మేజర్ న్యూస్**

ఎస్ టి పిపి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిరంజీవులుని ఐఎన్టీయూసీ కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షుడు పేరం రమేష్ ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచం అందజేసి, శాలువా తో సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాంట్ లో డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కానుగంటి శంకర్ కుటుంబాన్ని ఆదుకోవాలని వారికి రావలసిన ఇన్సూరెన్స్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు ద్వారా 30 లక్షల రూపాయలు ఇప్పించాలని, తమ కుటుంబానికి పవర్ ప్లాంట్‌లో అర్హతను బట్టి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి 45 డిగ్రీల పైన నమోదు కావడంతో పవర్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న అనేకమంది కార్మికుల యొక్క పనిని ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకే విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పనులు చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని అన్నారు, ఇతర కార్మిక సమస్యలు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ తొగరి కృష్ణ, ఉపాధ్యక్షులు మల్లేష్, రమేష్, జాయింట్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం రాజిరెడ్డి, మనోజ్, నరేష్, తిరుపతిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

